


# పాపం పరమేశం!

జాగర్లమూడి
స్వర్ణలత

**కాఫీ** కప్పుల్తో వచ్చిన ఆమెని చూడగానే ఉలిక్కిపడ్డాడు పరమేశం. కొంచెం పరీక్షగా చూస్తూ 'సుశీలలా ఉందే! ఉండటమేమిటి? సుశీలే. అప్పటికీ ఇప్పటికీ ఏమీ మార్పు లేదు. కాకపోతే కొద్దిగా వళ్ళు చేసి పిట పిట లాడుతోంది. మహా తల్లి. ఇక్కడ తేలిందా?'' అనుకున్నాడు.

సుశీల కూడా ఇతన్నెక్కడో చూశా ననుకుంది. గుర్తు రాక అడిగేసింది కూడా. ''మిమ్మల్నెక్కడో చూసి నట్లుందండి'' అని.

''బాగానే గుర్తున్నా నన్నమాట. ఏలూరులో మిమ్మల్ని చూసుకోవడానికి వచ్చాను.'' ఆమె మొహంలోకి పరిశీలనగా చూస్తూ అన్నాడు పరమేశం.

''ఓహ్...మీరా? భలే తమాషాగా కలుసుకున్నాం'' అని పెద్దగా నవ్వి లోపలికి చూస్తూ—''ఏమండోయ్...మీ ఫ్రెండ్ నాకు పరిచయమున్నవారే!''

# యువత

## మీ సాహితీ సంపద

నిర్వహణ : మంజుశ్రీ

### గత సంచికలో ఇచ్చిన 'సాహితీ సంపద' సమాధానాలు

1. వియన్నా నగరం. వూరంతా జలమయం. వీధుల్లో పడవల్లోనే సంచారం. తెల్లాకుల జొగయ్య గారి స్వీయ చరిత్రలో ప్రసక్తం.
2. అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు. ప్రోత్సాహకీడగా శ్రీశ్రీ నివాళి.
3. త్యాగరాజు. భోగరాజు విష్ణువు. త్యాగరాజు శివుడు.
4. లేపాక్షి. జటాయువును వూరడిస్తూ లేపక్షీ అన్న చోటని తెలుగువారి పుక్కిటి పురాణం.
5. పటాభి అనే తిక్కవరపు పటాభి రామిరెడ్డి. పస్చాన్గం చూడండి.
6. తిరుమల రామచంద్ర, ఆచార్య తిరుమల — కాదా!
7. విరాటపర్వం ఎత్తుకొంటూనే తిక్కనగారి స్వప్న వృత్తాంతంలో హరిహరనాథ సాక్షాత్కార సందర్భం.
8. శ్రీ రంగరాజ చరిత్రం — రచయిత నరహరి గోపాలకృష్ణమ సెట్టి. ప్రచురణ సంవత్సరం 1872.
9. నాలుగు భాగాలు.
10. అరుణాస్పదపురాన్ని వర్ణిస్తూ అల్లసాని పెద్దనగారు 'మనుచరిత్ర'లో.

**3**

### ప్రశ్నలు

1. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష— ఈ పద్య పాదం ఎవరు రాశారు? ఏ గ్రంథంలో ...
2. చివరకు మిగిలేది నవల మొదటి పేరు!
3. నా కొద్దీ తెల్ల దొరతనం — అని నినదించిన కవి.
4. మా తెలుగుతల్లికి మల్లె పూదండ — అని పాడిన కవి.
5. "సీ, హుక్కా ఖర్చుకు సాటిరాదు గద రాజోత్తంసయోజింపుమా" — అని హెచ్చరించిన మహాకవి.
ష. పానశాల ఎవరిది?
7. డామిట్ కథ అడ్డం తిరిగింది!
8. తెలుగులో వచ్చిన రెండో స్వీయ చరిత్ర.
9. మంచీ—చెడు అనే మంచి నవల రాసిన తెలుగు రచయిత.
10. మాండలిక భాషలో ఎక్కువ నవలలు రాసిన రచయిత.

**సమాధానాలు వచ్చే సంచికలో**

అంది సుశీల, పరమేశానికి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ.

పరమేశానికి సుశీల అంత ఫ్రీగా మాట్లాడటం నచ్చలేదు. తనని చూసి బెదిరిపోతుందనుకున్నాడు. కనీసం కాస్త బాధ పడుతుందనుకున్నాడు. పరమేశానికి తన అందంమీద చాలా నమ్మకం. నవ మన్మథుడినన్న గర్వం. సుశీల భర్త విశ్వం పీలగా, పేలవంగా ఉంటాడు. అతని పక్కన తనని వూహించుకుని సుశీల ఫీలవుతుందని భావించాడు. కాని. సుశీల మామూలుగా ఉంది.

విశ్వం తల దువ్వుకోవడం పూర్తి చేసి తనూ వచ్చి భార్య పక్కనే కూర్చున్నాడు.

"అయితే, పరిచయం చేసే శ్రమ తప్పిందన్నమాట. మా ఆవిడ గరల్స్ హైస్కూల్లో టీచర్‌గా పని చేస్తోంది. చెప్పుకోకూడదుగాని—అటు ఉద్యోగం, ఇటు ఇల్లూ, పిల్లల చదువు సంధ్యలు చాలా నేర్పుగా చూసుకుంటుంది. ఐ యామ్ లక్కీ." హాయిగా నవ్వుతూ అన్నాడు విశ్వం. ఆ నవ్వులో కనపడ్డ గర్వానికి పరమేశం లోలోపలే చిరాకు పడ్డాడు, పైకి నవ్వలేక నవ్వుతూ.

"మీ రిలా డెంచాగిరీ చేస్తే నాకూ, ఎదుటి వాళ్ళకూ కూడా బోర్‌గా ఉంటుందంటే విన్పించుకోరేం!" అని భర్తని చిరుకోపంతో మందలించింది. "ఏ మనుకోకండి. మా వారు కాస్త భోళా. సరే నా గురించి తెలిసిపోయింది. మీ లైఫ్ ఎలా ఉంది? పిల్లలెంత మంది?"

చెప్పాడు విశ్వం. అడక్కపోయినా, భార్య తెచ్చిన కట్న కానుకలు చెప్పాడు. అలా కాసేపు సంభాషణ జరిగిన తర్వాత పిల్లలు స్కూల్ నుంచి వచ్చారు.

"మా అబ్బాయికి ఆయన తెలివి తేటలు, అమ్మాయికి నా పోలిక వచ్చింది" అంది సుశీల, పిల్లల యూనిఫారమ్ విప్పుతూ. క్షణాలమీద వాళ్ళని స్నానం చేయించి బట్టలు మార్చి, టిఫిన్, పాలు ఇచ్చి ఆటలకి పంపింది. ముత్యాల్లా ఉన్న వాళ్ళని చూస్తుంటే తన పిల్లలూ, సంసారం గుర్తుకొచ్చి పరమేశం మనసు భగ్గుమంది.

'పెద్ద పతివ్రతైపోయింది. తన గురించి తెలియదనుకుంటోంది' అని పళ్ళు నూరుకున్నాడు లోపల. కాసేపటికి వెళ్తానని లేచిన పరమేశంతో చెప్పింది సుశీల—"ఈ సారి వచ్చేటప్పుడు వదిన గార్ని కూడా తీసుకురండి."

"అదేమిటి? వదినకగాడావగార్చారు!" వెకిలిగా నవ్వుతూ అన్నాడు పరమేశం.

"ఈ వరస మనకి బాగా కుదురుతుంది" అంది సుశీల తొణక్కుండా. వళ్ళుమండినా ఏమనలేక ఇంటిదారి పట్టాడు పరమేశం.

• • •

పరమేశానికి చాలా పెళ్ళి చూపులు జరిగాయి. అందరూ పిల్ల కుందనపు బొమ్మ తీరుని చూస్తారు. కాని ఇతనికి అనుమానపు రోగం.

మరీ అందగత్తె శత్రువై కూర్చుంటుందన్న భయంతో సంసార పక్షంగా ఉండే పిల్లని చూడమనేవాడు. కాని, అతని తల్లి వాళ్ళ అక్కగారి వూళ్ళో ఏదో పేరంటంలో సుశీలని చూసి ముచ్చటపడి పెళ్ళి చూపు లేర్పాటు చేసింది. పరమేశానిక్కూడా సుశీల బాగా నచ్చింది. కాని, పరమేశం మెదడులో దొలుస్తున్న అనుమానప్పురుగు పిచ్చి పిచ్చి ఆలోచన్లు చేస్తోంది. కన్యాత్వం పరీక్ష గురించి తల్లితో చెప్పబోతే ఆవిడ మొహం వాచేలా చీవాట్లు పెట్టింది. సుశీలని కాదనలేక పోతున్నాడు. మళ్ళీ ఏ మూలో పీడిస్తున్న అనుమానం. ఇక భరించలేక రహస్యంగా విషయ సేకరణ కోసం సుశీలా వాళ్ళ వూరెళ్ళాడు. హోటల్లో మకాం పెట్టాడు. కాని ఎలా ప్రారంభించాలో అర్థం కాలేదు. అదృష్టవశాత్తూ అతని రూమ్మేట్ బజార్లో కనబడ్డాడు. లెక్చరర్‌గా పని చేస్తున్నాడని తెలియగానే ప లేడు సంతోషపడిపోయి, మెల్లగా తన సమస్య చెప్పి ఆసరా అడిగాడు.

ముందు అతని మొహం ఎందుకో కోపంతో ఎర్ర పడింది. కాసేపాగి నిదానంగా అన్నాడు. "ఇంటి పేరు గుర్తా

వారేనా? కుందనపు బొమ్మలా ఉంటుంది కదూ? లాభం లేదోయ్. నీ అనుమానం పూర్తిగా కరెక్ట్. చాలా వ్యవహారా లున్నాయి" అన్నాడు.

"నే నదే అనుకున్నానోయ్. నడుము వెనక.."అని అభ్యంతరకరమైన పదజాలంతో మాట్లాడాడు పరమేశం.

"నువ్వు మాత్రం ఒక క్షణం కూడా ఇక్కడుండకు. చూశారంటే మత్తు మందు జల్లుతారు" అన్నా డతను వెళ్ళి పోతూ. పరమేశం మారు మాట్లాడ కుండా బండెక్కేశాడు.

ఆఖరికి గడప దాటనివ్వని అతి సదాచార కుటుంబంలో అక్షరం ముక్క రాని నల్లగా, పొట్టిగా, చింతమొద్దులా ఉండే రాజ్యలక్ష్మిని బోలెడు కట్నంతో పెళ్ళాడాడు. అతనికి భార్యమీద చాలా నమ్మకం. ఎందుకంటే పగలు చూస్తే రాత్రి కలలోకి వచ్చి భయపెడుతుంది కాబట్టి ఏ వెధవా కన్నెత్తి చూడడు. డబ్బుకి డబ్బూ వచ్చి పడింది. అందం దేముంది? మార్కెట్‌లో కూరగాయలు కొనుక్కున్నట్లు కొనుక్కోవ చ్చనుకు న్నాడు. అందుకే రాజ్యానికి భర్త మీద చచ్చేంత అనుమానం. ఈ మనిషి చూస్తే పంచదార చిలకలా ఉంటాడు. తనేమో తాటి బెల్లంలా ఉంటుంది. ఏ ఆడదాని కన్నుపడి తన సంసారం కూలిపోతుందోనని అహర్నిశలూ అప్రమత్తతతో ఉంటుంది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వస్తే అనుమానం. ఎవరినైనా పొరపాటున రెండు క్షణాలు దీక్షగా చూశాడా...ఆ రోజు పెద్ద యుద్ధమే. అందులోనూ రాజ్యం మహా గయ్యాళి. తడబడకుండా, అన్నమాట అనకుండా పాయింట్లతో ఏకధాటిగా తిట్టిపోస్తుంది. ఇరుగు పొరుగూ ముందు పరువుపోతుందన్న భయం లేదు. పైగా నలుగుర్నీ పిలిచి పంచాయితీ పెట్టించే ధైర్యముంది. రాజ్యం దగ్గర భర్తగా తన అస్త్రాలన్నీ ప్రయోగించి లాభం లేక కుక్కిన పేనులా ఉంటున్నాడు పరమేశం.

అతను ఇంట్లో అడుగు పెట్టగానే ధబీమని చప్పుడు, తర్వాత పిల్లాడి ఏడుపు తారస్థాయి నందుకుంది. అంటే రాజ్యం పరమేశం మీద కోపం పిల్లాడి మీద చూపించిందన్నమాట. ఇక వాడ్ని తిట్టే తిట్లన్నీ పరమేశానికి వర్తిస్తాయి.

"మాయదారి వెధవ. వూరి మీద పడి అచ్చోసిన ఆంబోతులా తిరగడానికి సిగ్గూ శరమూ ఉండాలి. ఎందుకూ వచ్చాయి ఏళ్ళు. రాళ్ళకి రావడంలా?" అని ఆగి—"ఎందుకురా అలా గొంతు చించుకుంటావు? నీ నోట్లో పిండా కూడు పెట్టా. నోర్మూయ్" అని పిల్లాడ్ని మళ్ళీ రెండు తగిల్చింది.

"ఎందుకే గుమ్మంలో కాలు పెట్ట గానే అలా భాగోతం చేస్తావు? నా కొలీగ్ కాఫీకని పిలిస్తే వెళ్ళాను."

"నే నేమన్నాను మిమ్మల్ని? ఇదిగో ఈ వెధవ స్కూల్ నుంచి వస్తూనే బాగ్ పారేసి ఆటలకి పోయి ఈ వేళకి తేలాడు. ఇలా అయితే వాడు బాగు పడ తాడా? ఎవర్నయినా పిలిచి అడగండి నే నన్నదాంట్లో తప్పుందేమో. ఉంటే చెప్పుతో కొట్టినా పడతాను. మీరు చూస్తే...వేళకి కొంపకి తగలడరు. పక్కింటాయన చూడండి. వేళకి వస్తాడు. వైనంగా పిల్లలకి చదువు చెప్తాడు. అవునూ...నిన్న సాయంత్రం ఆ మాధురి కొంప కెళ్ళాల్సిన ఖర్మేం పట్టింది? రంగయ్య చూశాడటలెండి మీ నిర్వాకం."

పరమేశానికి వూపిరి రాడలేదు. రంగయ్య ఆఫీసులో ప్యూన్. రాజ్యానికి గూఢచారిలా పని చేస్తూ ఉంటాడు. పరమేశం ఏం చేసినా అందించేస్తాడు. అలా ఆరాలు తీస్తే నా పరువేంగాను! అని చాలా సార్లు మొత్తుకుని రాజ్యం నోటి ధాటి కాగలేక వూరుకున్నాడు పరమేశం.

ఇది ఆడది కాదు. బ్రహ్మ రాక్షసి. ప్రాణాలు తోడేస్తోంది. విశ్వం ఇల్లు ఎంత హాయిగా ఉంది! దీనికి నన్ను చెవులు మూసి చావగొట్టడం తప్ప ఇంటి శుభ్రత తెలియదు. ఇల్లంతా మాసిన బట్టలు. పిల్ల లెప్పుడూ మురికోడుతూ ఉంటారు. వీధిలోకి తినేవి ఏమి అమ్మె వచ్చినా కాట్లు కుక్కల్లా ఎగబడతారు. వీళ్ళతో ఎక్కడ కెళ్ళినా పరువు పోతుంది.

చూసినదల్లా కావాలనడం, ఏడవడం, రాజ్యం కేకలు, పెద్దన్యూసెన్స్. వీధిలో అందరట తమ కుటుంబాన్ని తేలిగ్గా చూస్తారు. ఆఫీసు స్టాఫుక్కూడా తెల్సు. వేళాకోళం చేస్తూ ఉంటారు. ఇది బ్రతుకు కాదు. నరకం. తల పట్టుకు కుర్చీలో కూలబడ్డాడు పరమేశం.

అతనికి మళ్ళీ సుశీల గుర్తు కొచ్చింది పెళ్ళి చూపులకి సన్నగా, తీగలా ఉండేది. ఇప్పుడో ముద్దబంతి పువ్వులా, ఒడ్డూం డలా కొరుక్కు తినెయ్యాలన్పించేలా ఉంది. ఆ అందం, అణుకువ...చా...చా తనేమి టిలా ఆలోచిస్తున్నాడు! వాడో చవట. దీని సంగతి తెలియక తెగ పొంగి పోతున్నాడు. సమయం చూసి సంగతి చెప్తే...వెధవ ఏడుస్తాడు. రాజ్యానికి నోటి దురుసేగాని మచ్చలేనిది. స్వచ్ఛమైనది. అనుకున్నాడు పరమేశం. ఆ భావన అతని కెంతో తృప్తి నిచ్చింది.

రోజులు గడిచిపోతున్నాయి. ఒక రోజు విశ్వం కొడుకు బర్త్‌డే పార్టీకి స్టాఫ్ నంతా పిలిచాడు. పెద్ద ఎత్తున పార్టీ ఏర్పాట్లు జరిగాయి. చాలా మంది అతిధులొచ్చారు. బాగా సందడిగా ఉంది.

పరమేశం ఒక కుర్చీలో కూర్చో బోతూ పక్క కుర్చీలో ఉన్న వ్యక్తిని చూసి షాక్ తిన్నట్లుగా ఆగిపోయాడు. అతను సుశీల గురించి చెడుగా చెప్పిన తన ఫ్రెండ్ లెక్చరర్ కేశవరావు.

"గుర్తున్నానా?" అంటూ పలక రించాడు పరమేశం. కేశవరావుకి గుర్తు రాకపోతే, తనెవరో చెప్పుకున్నాడు.

"ఓహ్..నువ్వా?" ముభావంగా అన్నాడు కేశవరావు. పరమేశాన్ని చూడ గానే అతని మొహం సీరియస్‌గా అయింది. అత నలా చికాగ్గా ఉన్నా సుశీల గురించి ఏదో అడగాలనుంది పరమేశానికి. కాని ఎలాగో అర్థం కావడం లేదు. ఆఖరికి ఉండబట్టలేక అడిగాడు—"నీకు విశ్వం స్నేహితుడా? చుట్టమా?"

"విశ్వం నాకేం కాడు. సుశీలే చెల్లె లవుతుంది... పెద్దమ్మ కూతురు."

"వ్హాట్!"అదిరి పడ్డాడు పరమేశం. కళ్ళు ఎర్రబడ్డాయి. ఏదో అనబోతుంటే కేశవరావే అన్నాడు. "నీ ప్రశ్న నాకు తెల్సు. చెల్లెలై ఉండీ ఎలా చెప్పగలిగావా అని. నువ్వలా అడుగుతుంటే ముందు చావగొట్టాలన్పించింది. కాని, ఆలోచించాను. నేను మంచిగా చెప్తే బహుశా సుశీలని చేసుకోవడానికి నువ్వు ఒప్పుకో వచ్చు. కాని నీతో సుశీల బ్రతుకు నరక ప్రాయ మవుతుంది. నీ జబ్బు నిన్నేం చెయ్యదు. నీ జీవిత భాగస్వామి సుఖ సంతోషాలు కరువై కుళ్ళిపోతుంది. అందుకే సుశీల గురించి చెడుగా చెప్పేను. నువ్విప్పుడు అసహ్యంగా మాట్లాడి నీ కుళ్ళు మనసుని బైటపెట్టుకుని మరీ వెళ్ళావు. ఆడదాన్ని అంత తేలిగ్గా అంచనా వెయ్యకు. ఏది ఏమైనా సుశీల అదృష్ట వంతురాలు. మంచి భర్త దొరి కాడు. సుశీల కంతా చెప్పాను. నాకు థాంక్స్ చెప్పింది."

అతను చెప్పేది పూర్తి కాకుండానే పరమేశం విసురుగా లేచి బయట కెళ్ళి పోయాడు. పాపం పరమేశం! ★

